క్లుప్తంగా

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

అనంతగిరి : మండలంలోని లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను బుధవారం పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ సంతోష్‌కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. కోదాడ పరిధిలోని తమ్మరలో గల సీతారామ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ చేతుల మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. లబ్ధిదారులు కార్యక్రమానికి తప్పక హాజరై చెక్కులు పొందాలని సూచించారు.

సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక



మాట్లాడుతున్న రామకృష్ణారెడ్డి

మునగాల : వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పోషించాల్సిన బాధ్యత వారి పిల్లలదేనని తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టాస్కా) జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సీతానగరంలో (టాస్కా) గ్రామ కమిటీని ఆయన సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాణోతు హరిలాల్, ఉపాధ్యక్షుడిగా బి.హరియా, కార్యదర్శిగా జూలకంటి కోటిరెడ్డి, సహాయ కార్యదర్శిగా బాదావత్ సక్రూ, కోశాధికారిగా బాణోతు లాలు, కార్యవర్గ సభ్యులుగా బాణోతు బాలు, బాదావత్ దేవలా, బాదావత్ మాత్యా, బి.సక్రూ, బి.రాములు, బాదావత్ అచ్చాను ఎన్నుకున్నారు.

బంగారు బాషికాలు బహూకరణ



బాషికాలు చూపుతున్న లక్ష్మీప్రియాంక

నడిగూడెం : మండల పరిధిలోని రామాపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని గుట్టపై స్వయంభుగా వెలసిన శ్రీలక్ష్మీనర్సింహస్వామి కల్యాణ మహోత్సవానికి మంగళవారం అదే గ్రామానికి చెందిన దాములూరి లక్ష్మీప్రియాంక, తన కూతురు మహిలు రూ.25 వేల విలువ గల బంగారపు బాషికాలు బహూకరించారు. ఈ సందర్భంగా దాతను మారిశెట్టి నర్సింహారావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అభినందించారు.

హాథ్‌సే హాథ్ జోడో యాత్రను జయప్రదం చేయాలి

కోదాడరూరల్ : మండలంలోని గ్రామాల్లో ఈ నెల 9 నుంచి ప్రారంభం కానున్న కాంగ్రెస్ పార్టీ హాథ్ సే హాథ్ అభియాన్ జోడో యాత్రను విజయవంతం చేద్దామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారిలు మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. 9న అల్వాలపురం, దోరకుంట, నల్లబండగూడెం, చిమిర్యాల, మంగళితండా, 10న రెడ్లకుంట, కూచిపూడి, కూచిపూడి తండా, కాపుగల్లు, 11న అడ్లూరు, తొగర్రాయి, యర్రవరం, రామలక్ష్మీపురం, బీక్యాతండా 12న గుడిబండ, గణపవరంలో ఈ యాత్ర కొనసాగుతుందని వారు తెలిపారు. పార్టీ, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు.

అందె సత్యం పరామర్శ



వెంకటరాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ అందె సత్యం, తదితరులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన బొల్లేపల్లి వెంకటరాజు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. మంగళవారం ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు డాక్టర్ అందె సత్యం, డాక్టర్ శ్రీశ్రీ పారుపల్లి శ్రీనివాసరావులు వెంకటరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వెంకటరాజు కుటుంబసభ్యులను పరామర్శించారు. వారి వెంట సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి, హుస్సేన్, మాజీ సర్పంచ్ వెంకటచంద్ర, గోపరాజు, వెంకటనారాయణ, సురేష్ ఉన్నారు.

జాతీయస్థాయి స్మాష్ రాకెట్ పోటీలకు భార్గవాచారి



భార్గవాచారిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని మాధవరాయినిగూడెంకు చెందిన కన్నెకంటి భార్గవాచారి జాతీయస్థాయి సీనియర్ మెన్ స్మాష్ రాకెట్ పోటీలకు ఎంపికయ్యారు. దీంతో మంగళవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి భార్గవాచారిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి అమర్‌నాథ్‌రెడ్డి, అమర్‌గౌడ్, కౌన్సిలర్ ఎ.గంగరాజు, నాయకులు ఆవుల గురువయ్య, ఎం.లింగయ్య పాల్గొన్నారు.

రంగుల హోలీ.. ఆనందాల కేళీ

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో మంగళవారం హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. చిన్నపెద్దా అంతా కలిసి రంగుల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువతీ, యువకులు, చిన్నారులు, పెద్దలు కేరింతలు, నృత్యాలతో హోలీ వేడుకలను జోష్‌గా జరుపుకున్నారు. అపార్ట్‌మెంట్లు, కాలనీల్లో వేడుకలు డాన్స్ ఈవెంట్లను తలపించాయి.

– సాక్షి నెట్‌వర్క్



కోదాడ : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



హుజూర్‌నగర్‌లో హోలీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సైదిరెడ్డి



కోదాడ : న్యాయమూర్తి శ్యాంసుందర్‌కు హోలీ శుభాకాంక్షలు తెలుపుతున్న కోదాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు



కోదాడలో చిన్నారులు సందడి



చిలుకూరులో..



నడిగూడెం : హోలీ వేడుకల్లో పాల్గొన్న జెడ్పీటీసీ కవిత, తదితరులు



నేరేడుచర్లలో..



మునగాలలోని ఓ ప్రైవేటు పాఠశాలలో..



కోదాడరూరల్ : గుడిబండలోని ఎంపీపీ కవిత నివాసంలో..



మఠంపల్లి : చెన్నాయిపాలెంలో..



కోదాడరూరల్ : వేడుకల్లో కోదాడ ఫొటో, వీడియోగ్రాఫర్స్



హుజూర్‌నగర్‌లో హోలీ సంబరాల్లో చిన్నారులు



మోతె : సర్వారంలో ..



గరిడేపల్లిలో..

ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసిన దుండగులు

- చిలుకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన నారాయణపురం గ్రామ కార్యదర్శి



ఉపాధి హామీ బోర్డులను ధ్వంసం చేసిన దుండగులు

చిలుకూరు: మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో ఉపాధి హామీ నిధులతో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, గ్రామ నర్సరీలోని వస్తువులు, సామగ్రిని సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. పల్లె ప్రకృతి వనంలోని తాగునీటి ట్యాంకు, స్తంభాలను, క్రీడా ప్రాంగణంలోని క్రీడా సామగ్రిని, ఉపాధి హామీ బోర్డులను ధ్వంసం చేశారు. నర్సరీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బోరు మోటారును దొంగలించడంతో పాటు పైపులైన్లు నాశనం చేశారు. సుమారు రూ.2 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని గ్రామ కార్యదర్శి సారిక మంగళవారం చిలుకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగానే వస్తువులను ధ్వంసం చేశారని గ్రామస్తులు అంటున్నారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా సర్పంచ్ తమ్మనబోయిన శంకర్ అన్నారు. పోలీసులు పూర్తిస్థాయి విచారణ జరిపి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత



నగదు అందజేస్తున్న వాసవీ, వనితా క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : నేరేడుచర్లలోని ఎస్‌ఆర్‌కే అపార్ట్‌మెంటులో వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం హోలీ వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలకు వాసవీ క్లబ్ డిస్ట్రిక్ క్యాబినేట్ ట్రెజరర్ రాచకొండ విజయలక్ష్మి, డిస్ట్రిక్ చైర్మన్ వంగవీటి గురుమూర్తి–లక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. క్యాబినేట్ ట్రెజరర్ రాచకొండ విజయలక్ష్మి జన్మదిన వేడుకలు, వాసవీ క్లబ్ సభ్యుడు వీరమళ్ల సత్యనారాయణ–రాజ్యలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారు కేక్ కట్ చేశారు. అనంతరం నేరేడుచర్ల పారిశుద్ధ్య కార్మికుడు మట్టయ్య భార్య కిడ్నీ వ్యాధితో బాధపడుతుండడంతో క్లబ్ ద్వారా రూ.10 వేలు, విజయలక్ష్మి రూ.8 వేలు అందజేశారు. ఆర్యవైశ్య నిరుపేద కుటుంబానికి చెందిన సోమయ్య కుటుంబ పోషణకు క్లబ్ ద్వారా రూ. 5వేలు, విజయలక్ష్మి రూ. 2500 అందజేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గరిణే అరుణ, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు పాల్వాయి రమేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు కందిబండ వాసంతి, డిస్ట్రిక్ ఇన్‌చార్జ్ రాచకొండ శ్రీనివాస్‌రావు, లక్ష్మణ్, శ్రీలత, కోటేశ్వర్‌రావు, భాగ్యలక్ష్మి, రమేష్, సుధాకర్, నటరాజ్, గోపాలకృష్ణ, వెంకన్న, సత్యనారాయణ, రామకోటేశ్వర్‌రావు తదితరులున్నారు.

మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డికి పలువురి నివాళి

నేరేడుచర్ల : నేరేడుచర్ల మాజీ సర్పంచ్, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొణతం వెంకట్‌రెడ్డి (75) సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన 2001 నుంచి 2006 వరకు నేరేడుచర్ల సర్పంచ్‌గా కొనసాగాడు. కాగా వెంకట్‌రెడ్డి మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, నేరేడుచర్ల మాజీ ఎంపీపీ తాటికొండ రామనర్సింహారెడ్డి, చెన్నబోయిన సైదులు, పారేపల్లి శేఖర్‌రావు, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, పాలకవీడు ఎంపీపీ భూక్య గోపాల్, మఠంపల్లి మాజీ ఎంపీపీ సాముల శివారెడ్డి, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి, సీపీఎం పట్టణ కార్యదర్శి నగేష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయ నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు వెంకట్‌రెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు.


'ఇంటింటికి టీడీపీ'

నడిగూడెం : మండల పరిధిలోని బృందావనపురంలో మంగళవారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశానుసారం ఇంటింటికి టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ కోదాడ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఓరుగంటి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో చిలుకూరు వైస్ ఎంపీపీ జనపనేని కృష్ణారావు, మండల నాయకుడు దొంతగాని శ్రీను, వీఎల్‌ఎన్‌గౌడ్, పుట్టా ఆంజనేయులు, కాసాని వీరబాబు, శ్రీనివాస్‌గౌడ్, ఉపేందర్‌గౌడ్, ఎల్లమ్మ, వీరమ్మ పాల్గొన్నారు.

వైభవోపేతంగా కల్యాణ మహోత్సవం



మునగాల : రేపాలలో శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



మేళ్లచెరువు : వేపలమాధవరంలో ఎద్దుల పందేలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

మునగాల : మండలంలోని రేపాల శివారులో గల స్వయంభు శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం రాత్రి స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని పురోహితులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా ఎదుర్కోళ్ల మహోత్సవం నిర్వహించారు. అనంతరం కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రంగా, పూజారి రామకృష్ణాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బరాఖత్‌గూడెం శివారులో..

మండలంలోని బరాఖత్‌గూడెం, కృష్ణానగర్ గ్రామ శివారులో గల పెద్దగట్టుపై వెలసిన స్వయంభు శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ ప్రధాన అర్చకుడు వారణాసి బుచ్చి రామయ్య శాస్త్రి ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఐదువేల మందికి అన్నదానం చేశారు.

శ్రీలక్ష్మి తిరుపతమ్మగోపయ్యస్వామి కల్యాణం

మేళ్లచెరువు : మండల కేంద్రంతో పాటు కందిబండ, వేపలమాధవరం, కప్పలకుంటతండా, శివబాలాజీనగర్ తండా గ్రామాల్లో శ్రీలక్ష్మీ తిరుపతమ్మ సమేత శ్రీగోపయ్యస్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం కందిబండ, వేపలమాధవరం గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా కల్యాణం సందర్భంగా వేపలమాధవరంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎద్దుల పందేలను ప్రారంభించి మాట్లాడారు. పీఏసీఎస్ చైర్మన్ పత్తిపాటి రవిందర్‌రెడ్డి, రుక్కయ్య యాదవ్, ఎంపీటీసీ కొండల్‌రావు, శ్రీనివాస్, పకీరారెడి పాల్గొన్నారు.

రేబల్లెలో..

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలం రేబల్లెలో వేంచేసి ఉన్న గంగాపార్వతీ సమేత శ్రీశారదా చంద్రమౌళీశ్వర స్వామి వారి కళ్యాణాన్ని మంగళవారం తెల్లవారుజామున పూజారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను పట్టుపీతాంబ్రాలతో అలంకరించారు. వేదమంత్రోచ్చారణ మధ్య కల్యాణ ఘట్టాన్ని జరిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

పేదరికం నుంచి ప్రొఫెసర్ స్థాయికి..

- భర్త ప్రోత్సాహంతో ఉన్నత విద్య అభ్యసించిన నీలమ్మ
- మూడు అవార్డులు ఆమె సొంతం
- ముగ్గురు ఆడ పిల్లలనూ తీర్చిదిద్దుతూ ఆదర్శంగా నిలుస్తున్న నారీమణి
- నేడు మహిళా దినోత్సవం



కుటుంబ సభ్యులతో దున్నా నీలమ్మ

మహిళా దినోత్సవం

నడిగూడెం : ఆమెది నిరుపేద కుటుంబం. చిన్న వయస్సులోనే పెళ్లైంది. అయినా గానీ చదువుపై శ్రద్ధతో అధ్యాపకురాలి నుంచి ప్రొఫెసర్ స్థాయికి ఎదిగింది. పీహెచ్‌డీ చేసి, పుస్తకాలు రచిస్తూ తన ఇద్దరు కూతుళ్లను ఎంబీబీఎస్, మరో కూతురును ఇంజినీరింగ్ చదివించి ఆదర్శంగా నిలిచారు.. నడిగూడెం మండల కేంద్రానికి చెందిన దున్నా నీలమ్మ. భర్త సురేష్ వృత్తి రీత్యా చిరు వ్యాపారి. 17 ఏళ్ల వయస్సులోనే ఆమెకు వివాహం జరిగింది. చిన్న వయస్సులోనే ముగ్గురు ఆడపిల్లలు జన్మించారు. భర్త సురేష్ ప్రోత్సాహంతో బీఫార్మసీ, ఎం.ఫార్మసీ చదువులు పూర్తి చేసి, బీ ఫార్మసీ కళాశాలలో 2004 నుంచి అధ్యాపకురాలిగా ఎంతో మంది విద్యార్థులకు పాఠాలు బోధించారు. కర్నాటకలోని మైసూరులో పీహెచ్‌డీ పూర్తి చేసి పలు కళాశాలల్లో అధ్యాపకురాలుగా పని చేశారు. ప్రస్తుతం సూర్యాపేట శివారులోని వికాస్ సైన్స్ కళాశాలలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

మూడు ఉన్నత స్థాయి అవార్డులు

ఫార్మసీ రంగంలో నీలమ్మ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ పలు రకాల పరిశోధనలు జరిపి, పుస్తకాలు రచించి, ఉన్నత స్థాయి అవార్డులు పొందారు. 2021లో ఇండియన్ ఉమెన్ ఎచీవర్స్, ఇండియన్ ఎచీవర్స్ ఇంటర్నేషల్ రీసెర్చ్ అసోసియేషన్ ఢిల్లీ వారిచే అవార్డులు పొందగా ఏప్రిల్‌లో జరగనున్న బెస్ట్ రీసెర్చ్‌గా పాండిచ్చేరి నుంచి అవార్డు పొందనున్నారు.

ముగ్గురు ఆడపిల్లలు ప్రయోజకులుగా..

నీలమ్మ భర్త సురేష్ ప్రోత్సాహంతో ముగ్గురు ఆడ పిల్లలను ఉన్నత చదువులు చదివించారు. పెద్ద కూతురు సౌందర్య అమెరికాలోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. అలాగే ఇద్దరు చిన్న కూతుర్లు కవలలు. ఆ ఇద్దరు సౌమ్య, శ్రావ్యలను ఎంబీబీఎస్ చదివించారు. సౌమ్య ఎంబీబీఎస్ పూర్తి చేసింది. శ్రావ్య హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎండీ చదువుతున్నది.

కష్టపడి చదివితేనే..



నాకు చిన్న వయస్సులో వివాహమైనా అధైర్య పడలేదు. నా భర్త సురేష్ ప్రోత్సాహంతో ఉన్నత చదువులు చదివాను. నా కూతుర్లను కూడా ఉన్నత చదువులు చదివించాను. ప్రతి విద్యార్థి తమ అధ్యాపకులు చెప్పింది విని, పాటించాలి. ప్రతిఒక్కరూ కష్టపడి చదివితేనే ఉన్నత స్థాయికి ఎదుగుతారు.

– డాక్టర్.దున్నా నీలమ్మ, నడిగూడెం

మండల అభివృద్ధిలో 'ఆ నలుగురు'



గరిడేపల్లి మండలంలోని పల్లెప్రకృతి వనంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీడీఓ

గరిడేపల్లి : మండలంలోని నలుగురు మహిళలు ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా ఉంటూ మండల అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. మండలంలో ఎంపీపీగా పెండెం సుజాత, జెడ్పీటీసీగా పోరెడ్డి శైలజ, ఎంపీడీఓగా కె.వనజ, ఎంపీఓగా లావణ్య ఉన్నారు. కాగా వీరు మండలంలో ఉన్నతమైన పదవుల్లో ఉండి ముందుకు దూసుకెళ్తున్నారు. గరిడేపల్లి ఎంపీపీగా పెండెం సుజాత, అదే విధంగా నేరేడుచర్ల మండలం పత్తేపురం గ్రామానికి చెందిన పోరెడ్డి శైలజ జెడ్పీటీసీగా పనిచేస్తున్నారు. అదేవిధంగా మండల ఎంపీడీఓగా వనజ, ఎంపీఓగా లావణ్య విధులు నిర్వర్తిస్తున్నారు. వారు మండలంలో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో చురుకైన పాత్రను పోషిస్తూ పురుషులకు తాము ఏమీ తక్కువ కాదంటూ ముందుకు సాగుతున్నారు. మండల అభివృద్ధికి కృషి చేస్తూ మంచి పేరును సంపాదించుకుంటున్నారు. నేడు మహిళా దినోత్సవం సందర్భంగా వారు మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

స్త్రీ, పురుష సమానత్వానికి పోరాడుదాం



కార్యక్రమంలో పాల్గొన్న ప్రగతి శీల సంఘం మహిళా నాయకురాళ్లు

గరిడేపల్లి : స్త్రీ, పురుష సమానత్వానికి పోరాడేందుకు మహిళలు సిద్ధం కావాలని ప్రగతి శీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) డివిజన్ నాయకురాళ్లు దుర్గమ్మ, మేకల రాజేశ్వరి అన్నారు. మంగళవారం మండలంలోని వెలిదండ గ్రామంలో ప్రగతి శీల మహిళా సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వల్లపుదాసు రాజ్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. మహిళలపై లైంగిక దాడులు, హత్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో నాయకురాళ్లు దుగ్గి చైతన్య, పోటు మంగమ్మ, అనంత రమ, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామల్ల నవీన్, మాజీ సర్పంచ్ అంజయ్య, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి మీసాల వెంకటేశ్వర్లు, నాగేంద్ర, భవాని, కనకరావు, పద్మ, సైదమ్మ, సుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

డివైడర్ ఏర్పాటు చేయాలని రాస్తారోకో



చిలుకూరులో హైవేపై రాస్తారోకో చేస్తున్న హరిజనవాడ వాసులు

చిలుకూరు : చిలుకూరు హరిజనవాడ వద్ద కోదాడ– జడ్చర్ల జాతీయ రహదారిపై డివైడర్ లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, తక్షణమే అధికారులు డివైడర్, డ్రెయినేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హరిజనవాడ వాసులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారిపై అధికారులు కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. తక్షణమే ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వారికి నచ్చజెప్పి ధర్నాను విరమింపజేశారు. అదేవిధంగా డివైడర్ సమస్యను డీఈ రవీందర్‌రెడ్డికి పోలీసులు ఫోన్‌లో తెలుపగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు కందుకూరి ఉపేందర్, గజ్జి ముత్యాలు, నూకపంగు ఉపేందర్, సిద్దెల ప్రభాకర్, కందుకూరి కృష్ణమూర్తి, అమరారపు శ్రీను, సిద్దెల రాములు, శ్రీను, చిరంజీవి, నాగయ్య, నాగరాజు, రంజిత్, సాయి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల వినూత్న నిరసన



బస్సు డ్రైవర్‌కు గులాబీ పూలు ఇచ్చి నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ పట్టణంలోని రోడ్లపై ఏర్పడిన గుంతలు పూడ్చడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేయడంపై బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఇంటి రవి ఆధ్వర్యంలో మంగళవారం బీజేపీ నాయకులు వినూత్న నిరసన తెలిపారు. స్థానిక శాంతిస్తూపం వద్ద ఉన్న వివిధ వాహనాల డ్రైవర్లకు గులాబీ పూలు ఇచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మెయిన్ రోడ్డులో పడిన గజం లోతు గుంతలలో బస్సులు, ఆటోలు, ఇతర వాహనాలను జాగ్రత్తగా నడపాలని, ప్రయాణికులను క్షేమంగా గమ్యాలకు చేర్చాలని కోరారు. గుంతలమయమైన మెయిన్ రోడ్డును త్వరగా సీసీ రోడ్డుగా మార్చాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఉమామహేశ్వరరావు, జి.గోపి, కె.నాగరాజు, జి.రవి, ఎస్.రాంబాబు, డి.మురళి, గోపి, కృష్ణ, మట్టయ్య, శ్రీనివాసరావు, అమర్, తదితరులు పాల్గొన్నారు.

తొగర్రాయిలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



హోమంలో పాల్గొన్న భక్తులు

కోదాడరూరల్ : మండల పరిధిలోని తొగర్రాయిలో గల శ్రీ సంతాన వేణుగోపాలస్వామి వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం దేవతాహ్వానం, మండప పూజలు, భేరి, హోమ పూజలు నిర్వహించి సంతానం లేని దంపతులకు గరుడ ప్రసాదం అందించారు. ఇక్కడ ప్రసాదం స్వీకరిస్తే సంతానం కలుగుతుందని భక్తుల విశ్వాసం. రాత్రి స్వామివారి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, అర్చకులు విష్ణువర్ధనచార్యులు, పుల్లేశ్వరశర్మ, రాకేష్‌శర్మ, ధర్మకర్తలు యాదా నరసింహారావు సురేష్, మహేష్, లక్ష్మీనరసింహశాస్త్రి, హనుమంతరావు, సింగరయ్య, ఏడుకొండలు, గోపిరెడ్డి తదితరులు ఉన్నారు.